RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం

అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం

ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




## ప్రైవేటు బస్సు దగ్ధం.. ముగ్గురి మృతి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :118 | గురువారం 22 జనవరి 2026 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in




మూసీ పునరుజ్జీవంలో భాగస్వామ్యంపై ఆసక్తి

సెమీకండక్టర్, ఈవీలలో కొత్త యూనిట్ల ఏర్పాటుపై చర్చ

టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో సీఎం భేటీ

దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సీఎం రేవంత్ ప్రతిపాదన

వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు

వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు

హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం

రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

# క్రీడా మైదానాల అభివృద్ధికి ‘టాటా’ సంసిద్ధత

హైదరాబాద్: వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.




## మేడారంలో జాతర సందడి

భారీగా తరలి వస్తున్న భక్త జనం

ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ

గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు

## మహిళలకు 4 వందల కోట్ల ప్రమాద భీమా



### మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ అండగా నిలుస్తుంది - మంత్రి సీతక్క.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

భీంగల్, జనవరి 21,మన సాక్షి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల్లో ఉండి ప్రమాదవ శాత్తు మరణించిన 4 వందల మంది సభ్యులకు రూ 10 లక్షల చొప్పున రూ. 40 కోట్లు అందజేసినట్టు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ద?న?స?రి అనసూయ (సీతక్క) తెలిపారు. బుధవారం మండలం మెండోరా గ్రామ బైపాస్ నుండి కమ్మర్ పల్లి మండలం నర్సాపూర్ వరకు రూ కోటి.85 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్బం గా గ్రామంలో మంత్రి దాసరి అనసూయ సీతక్క

మిగతా 2లో




## అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

- కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- వైకాపా ఉండగా రోజుకో బటన్ నొక్కే వాడిని
- ఇక ఏడాదిన్నర తరవాత పాదయాత్రతో ప్రజల్లో ఉంటా
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి పరాభవం తప్పదు
- ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో భేటీలో జగన్ వెల్లడి

చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ




## 47 మంది కమిషనర్ల బదిలీ తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

హైదరాబాద్::మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.
ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.
కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.
టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్
జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ.
ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ.
జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ.పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.

## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

ఎవరు కోరినా మద్దతు ఇస్తాం ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత




## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

జగిత్యాల: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ‘జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం.



అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

అమరావతి:వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరుతోనే పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచె÷–లలెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా



అబద్ధాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్కచె÷–లలెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరపున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి' అని అన్నారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి



న్యూఢిల్లీ,: సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయన్ని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు. ?

# ప్రైవేటు బస్సు దగ్ధం.. ముగ్గురి మృతి

## మంటల్లో కాలిపోతున్న బస్సు, లారీ



నంద్యాల : అర్ధరాత్రి సమయం.. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పింది.. డివైడర్? మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది.. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్?కు వెళ్తున్న ఓ ఏఆర్?బీసీవీఆర్? ప్రైవేటు ట్రావెల్స్? బస్సు బుధవారం అర్ధరాత్రి 2 గంటలు దాటాక నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్ద ప్రమాదానికి గురైంది. టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్? దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్? లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్?తో పాటు లారీ డ్రైవర్, క్లీనర్? మృతిచెందారు. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించారు. ఆ దారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్? వాహనాన్ని ఆపి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. కిటికీల్లోంచి దూకేయడంతో పదిమందికిపైగా ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మంటలు విస్తరించడంతో లారీ కూడా కాలిపోయింది. బస్సు డ్రైవరుతో పాటు లారీ చోదకుడు, క్లీనర్? మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# సభకు రాకుండా జీతాలు తీసుకుంటే ఎలా

లక్నో: శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్–నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలని అయ్యన్నపాత్రుడు సూచించారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

# కుక్కల గురించి కాదు...

**భర్తలను చంపుతున్న వారి సంగతేంటి రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు**

హైదరాబాద్: రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

హైదరాబాద్: జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు . దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారన్న అంశం గురించి తనకు తెలీదని, తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ 300 డివిజన్ల ప్రతిపాదన బీఆర్ఎస్ హయాంలోనిదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కొనసాగిస్తోందన్నారు. జాగృతి జనంబాట ముగింపు మార్చి పదో తేదీన అనుకుంటున్నామని.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని కవిత పేర్కొన్నారు.'నా టా÷–గ్గ్÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టా÷–గ్గ్÷ట్ కూడా ఉంది. కేటీఆర్‌ను కూడా విమర్శించాను. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడను. రాజకీయ కన్స్‌ట్లెన్సీలు ఎవరినీ నేను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడాను' అని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ మీద ఆంధ్రావారి విగ్రహాలు తప్ప తెలంగాణ మహనీయులవి లేవని.. వాళ్ల విగ్రహాలు తొలగించాలని తాము అనటం లేదని.. అవసరం వస్తే తప్పదంటూ వ్యాఖ్యానించారామె. అమరజ్యోతిపై అవినీతి మరకలు పడ్డాయని, అందుకే దాన్ని ఓపెన్ చేయడంలేదని కవిత అన్నారు.ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలు ఉండాలన్నారు. ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహం అక్కడ

# మహిళలకు 4 వందల కోట్ల ప్రమాద భీమా



బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ తో కలిసి ప్రసంగించారు. మహిళా సంఘాల్లో సభ్యులగా చేరాలని సూచించారు. సంఘాల్లో ఋణం తీసుకుని మరణించిన వారికి సైతం రూ 2 లక్షలు మాఫీ అవుతుందన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబం బాగుపడుతుందని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సైతం మహిళల పేరిట ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు నిదర్శనం ఇందిరమ్మ ఇండ్లు మహిళా సభ్యుల పేరిట ఇవ్వడం అన్నారు.ఐకేపీ ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిదర్శనం అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంఘాల్లో ఉన్నా లేకున్నా అందరు మహిళలకు చీరలు అందజేయడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం కాకుండా మండలానికి ఒక్క బస్సు మహిళా సంఘాల కు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు.తన కు సమ్మక్క సారక్క జాతర బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ

బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ కోరిక మేరకు రావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గా ఓటమి చెందినప్పటికి గెలిచిన వ్యక్తి కంటే ఎక్కువ నియోజకవర్గం అభివృద్ధి కొరకు ముత్యాల తాపత్రయం పడుతారని అన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్ల జీతాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్, మిషన్ భగీరథ ఏఈ అమూల్య, సర్పంచ్ కుంట లక్ష్మి, ఉప సర్పంచ్ రమేష్, పల్లె శేఖర్, కోరాడి లింబాద్రి,వివిధ వార్డులకు చెందిన వార్డ్ సభ్యులు, వీడీసీ సభ్యులు, యూత్ యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో జాతర సందడి



ములుగు: మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు – అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుండి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమేరలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలి

**మిర్యాలగూడ, జనవరి 21, మన సాక్షి:**



యుద్ధ ప్రాతిపదికపైన రైతులకు యూరియా అందించాలి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో యాసంగి సీజన్లో వరి నాటు వేసి దాదాపు 20 నుండి 25 రోజులు కావస్తుంది రైతులకు సకాలంలో యూరియా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని చెప్పటంతో స్మార్ట్ ఫోన్లో ఉన్న రైతులు యూరియా బుకింగ్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా చుట్టుపక్కల 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు మీ యూరియా వచ్చిందని మీరు అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారు వచ్చిన రైతులు యూరియా తెచ్చుకోలేక చాలా తంటాలు పడుతున్నారు కొంతమంది రైతుల దగ్గర స్మార్ట్ఫోన్ లేక బుకింగ్ చేసుకోలేదు నేటికీ వారు ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూడా పునరా పునరా ఆలోచన చేసి ఆన్లైన్ సిస్టమును రద్దుచేసి నేరుగా రైతు అన్ని గ్రామాలకు వ్యవసాయ అధికారుల ద్వారా గాని లేక ప్రభుత్వ అధికారుల ద్వారా గాని అన్ని గ్రామాలకు యూరియా సప్లై అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి సిపిఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం జిల్లా యాదగిరి కొండేటి సైదులు ప్రవీణ్ నాగేషు మున్ని నాగు నాయక తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ కట్ట మహేష్ కు వైద్య బృందం సన్మానం

**చింతపల్లి,జనవరి 21,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కట్ట మహేష్ ను బుధవారం కురంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఉద్దేశించి సర్పంచ్ కట్ట మహేష్ మాట్లాడుతూ ప్రతినిత్యం మన గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి మీ వైద్య సేవా కార్యక్రమాలు అందించాలనిసూచించారు. మన గ్రామ ప్రజల ఆరోగ్యాలే మనకు శ్రీరామరక్షఅని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. తనకు పదవి ముఖ్యం కదని గ్రామ సేవే నా లక్ష్యం అన్నారు. అందుకోసం తాను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో త్వరలో దర్గా ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు జరగనున్న సందర్భంగా ఏ ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మనమందరం కలిసికట్టుగా ఉండి గ్రామ ప్రజలకు సేవలందిద్దామన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములమై ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచును సన్మానించిన వారిలో సీనియర్ ఏఎనం జయ, గాయత్రి, కిరణ్, ఆశ వర్కర్లు విజయ,జయమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..


## వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలి



**కోటగిరి, జనవరి 21, మన సాక్షి:**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ల ధరించాలని రుద్రూర్ సీఐ కృష్ణ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అరైవ్,అలైవ్ కార్యక్రమం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉమ్మడి మండలాల రిపోర్టర్లకు బుధవారం రుద్రూర్ సిఐ కృష్ణ చేతుల మీదుగా హెల్మెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... మోటార్ వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వెళ్లాలని అన్నారు.వేగంగా వెళ్లడం చాలా ప్రమాదం అని ఫోన్ మాట్లాడుతూ వాహనం నడప రాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సునీల్ ,ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హన్మంత్, స్థానిక సర్పంచ్, మధు, పాత్రికేయులు పుప్పాల సాయిలు, సాయిబాబాగౌడ్,హన్మంత్ రావు, పులకంటి కృష్ణ,రాములు,లక్ష్మన్, పెంటయ్య, సాయిలు, రాము, సైదయ్య,రాజు, గంగాధర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**శివంపేట జనవరి 21 మన సాక్షి**

శివంపేట మండలంలోని టీక్య దేవమ్మ గూడెం తండాలో చెందిన బానోత్ బద్య 55 అనారోగ్యంతో మృతి చెందడం పట్ల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ఐదువేల రూపాయలు అంత్యక్రియల కోసం తాండ సర్పంచ్ లకావత్ తేజస్విని రాజేందర్ నాయక్ అందజేశారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ రాజేందర్ నాయక్. ఉన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత



**నారాయణపేట టౌన్, జనవరి 21 మనసాక్షి:-**

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని సి ఐ. శివశంకర్ అన్నారు. జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట పట్టణంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలపై ప్రెస్ మీట్ ద్వారా వివరించా రు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు భద్రత నియమా లకు సంబంధించిన వాల్ పోస్టర్లు అతికించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మానవ నిర్లక్ష్య మేనని, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకపోవడం వంటి వాటి వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు, గాయత్రి, విద్యార్థులు లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మిర్యాలగూడ, జనవరి 21, మన సాక్షి:**



వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, మన అజాగ్రత్త మనకే కాక ఇతరులకు కూడా ప్రమాదాలను కలిగిస్తుందని, కనుక రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మిర్యాలగూడ వన్ టౌన్ ఏఎస శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కాంపెయిన్ – లో భాగంగా డీ.జీ.పీ. బి. శివధర్ రెడ్డి, నల్గొండ ఎస్. పి. శరత్ పవార్ గార్ల ఆదేశాల మేరకు.కె ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంచుకొని ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను ఏ విధంగా కాపాడుకోవాలో తెలియజేసారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల ద్వారా అనేకమంది మృతి చెందుతున్నారు. కనుక ప్రతిఒక్కరు ఈ విషయాన్ని గమనించి రోడ్డు భద్రతా చర్యలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన అజాగ్రత్త వల్ల కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని, నేటి యువత అతి వేగంతో, బాధ్యతా రాహిత్యంతో వాహనాలను నడిపి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, కనుక హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాష్యానాయక్, గోపమ్మ, హుస్సేన్, సైదులు మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**వెల్దండ జనవరి 21 మన సాక్షి:**



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షిత గమ్యాలను చేరుకోవాలని వెల్దండ ఎస్సై కురుమూర్తి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, పోలీసుల ఆధ్వర్యంలో భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. అనంతరం నిత్యం హెల్మెట్ ధరించే వాహనదారులు, సాక్షి రిపోర్టర్ శ్రీను, జనం సాక్షి రిపోర్టర్ దండు జగన్, ఈదులపల్లి శ్రీనివాసులకు బహుమతిగా డైరీలు అందజేశారు. నివారణకై ద్విచక్ర వాహనదారులందరి తో కలిసి హెల్మెట్ ధరించి పోలీసులు, ప్రజా ప్రతినిధులు ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు శిరస్త్రానం ధరించి, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గుద్దేటికి స్టాల్, మారేపల్లి శ్రీను, దేవేందర్, మసిగుండ్ల వెంకటేష్, సిర్సనగండ్ల శేఖర్, రిటైర్డ్ ఆర్మీ ప్రవీణ్ రెడ్డి, నాయకులు బడక రామకృష్ణ, పుల్లయ్య, ఎండి రషీద్, ఈదులపల్లి శ్రీనివాసులు, మంగళగిరి శ్రీను, శివ గౌడ్, అఫ్రోజ్, అనిల్, దాసరి మహేష్, చంద్రశేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**టేక్మాల్ , జనవరి 21మన సాక్షి:-**



రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. బుధవారం అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై అరవింద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు నేటి యువకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చున్ని, తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

**శివంపేట జనవరి 21 మన సాక్షి**



క్రీడల్లో క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాల్సిన అవసరం ఉండదని ఎంఈఓ బుచ్చ నాయక అన్నారు. శివంపేట మండలంలోని మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల శివంపేట లో జరిగిన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచఎం బాలచంద్రం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## పదిలో" ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకలు

**చింతపల్లి,జనవరి 21,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల వీటినగ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను రిపబ్లిక్ డే రోజున అందజేయనున్నట్లు స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థుల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే తయారుచేసిన మోడల్ పేపర్ కొచ్చన్ బ్యాంక్ బుక్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బుక్స్ ను పంపిణీ చేస్తూ, విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడారు. గత సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 20,000 వేల రూపాయలు,ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి15వేల రూపాయలు, తృతీయ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 10 వేల రూపాయల నగదును అందించేందుకు వారు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ బహుమతులను జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందుకని మరింత ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ, రమణారెడ్డి, చింతపల్లి తాసిల్దార్ విజయలక్ష్మి, పాఠశాల అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, వార్డు సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ, జనవరి 21, మన సాక్షి:**



రూల్స్ కు వ్యతిరేకంగా వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను నియంత్రించాలని రోగాల పేరుతో పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణని కలిసి విజ్ఞప్తి చేసినట్టు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయిందని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీలిచి పిప్పి చేస్తున్నాయి..మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని చిన్నపాటి రోగాన్ని కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. జ్వర బాధితులు వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ కనీసం లేబుల్లో ఆస్పత్రుల్లో కానీ ఫీజులో పట్టికను ఎక్కడ కూడా ఉంచడం లేదన్నారు వైద్యానికి ఒక్కొక్క ప్యాకేజీ నిర్ణయించి రోగులనుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,ఎస్పీ నాయుడు దొనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం

**శివంపేట జనవరి 21 మన సాక్షి**



శివంపేట మండలంలోని కొంతంపల్లి గ్రామానికి చెందిన కోమటి పెంటమ్మ అనారోగ్యంతో మృతి పట్ల మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి ఐదువేల రూపాయలు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్ సభ్యులు వెంకటేశం భూమలింగం కుమార్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పంచాయితీ రాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**నారాయణపేట టౌన్, జనవరి 21 మనసాక్షి:-**



నారాయణపేట జిల్లా పంచా యతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదన పు కలెక్టర్ శ్రీను, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వ హణ అధికారి మొగులప్పతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పంచాయ తీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యో గులందరికీ నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నారాయణపేట జిల్లా అధ్య క్షుడు నార్యా నాయక్, ప్రధాన కార్యదర్శి జి. రామ కృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కొండన్న, కోశా ధికారి చైతన్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కార్య వర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆదినారాయణుడు

## 22 న ప్రారంభం

**సంగారెడ్డి జిల్లా : జనవరి 21 (మన సాక్షి)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో తెలంగాణ కంచిగా పేరుగాంచిన కొడకంచి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామివారి ఆలయం వెయ్యేల చరిత్ర కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రం బంగారు బల్లి వెండి బల్లి ఈ యొక్క ఆలయానికి ప్రత్యేక విశిష్టత కలిగి ఉంది. కాంచీపురంలోని వరదరాజ పెరుమల్ ఆలయంలో ఉన్నట్లుగానే ఇక్కడ బంగారు తల్లి వెండిబల్లి ప్రతీక కంచి క్షేత్రంలో జరిగే పూజలు ఈ యొక్క ఆలయంలో తమిళ్ పెరుమల్ వేదమంత్రాలతో ఈ యొక్క వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. ఈ యొక్క ఆలయానికి తమిళనాడులోని కంచికి వెళ్లకుండా తెలంగాణ కొడకంచికి రావాలని ఇక్కడ ప్రతిదీ, సరిసురుపాల వల్ల కలిగే దోషాలు పాము బల్లి వంటి సకల దోషాలు ఈ యొక్క ఆలయంలో ఈ ప్రతిమలను తాకడం ద్వారా ఆయా దోషాల నుండి విముక్తి పొందుతారని, ఆలయ సమీపంలో ఉన్నటువంటి తెలంగాణలోని వెయ్యేల చరిత్ర గలిగిన బ్రహ్మసూత్ర శివలింగం అతి పవిత్రమైన శివలింగం నీటిలో కొట్టుకు వచ్చిందని ఇది కోటి శివలింగాలతో సమానమని భక్తులు నిరంతరం అభిషేకాలతో ఈ యొక్క ఆలయాన్ని సందర్శిస్తారు.

ఈ ఆలయం సందర్శించడం ద్వారా సకల అష్టైశ్వర్యాలను పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారని, కొడకంచి దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతుందని ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు తెలిపారు.

ఈ యొక్క ఆలయ బ్రహ్మోత్సవ వార్షికోత్సవాలు 22న మొదలుకొని 31వ తేదీ వరకు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 22న శుద్ధ చవితి అధ్యయనోత్సవం తొలాకి



సేవ, 23న పంచమి అధ్యయనోత్సవం సాయంత్రం తులాకి సేవ ఊరేగింపు, 24న పరమపధోత్సవం పుట్ట బంగారు సేవ అగ్ని ప్రతిష్ట, 25న శ్రీవారి ధ్వజ రోహణం సాయంత్రం స్వామివారి దివ్య కళ్యాణోత్సవం, అశ్వసేవ ఊరేగింపు, 26న హనుమంత సేవ ఊరేగింపు, 27న గరుడ ప్రతిష్ట గరుడ వాహన సేవ ఊరేగింపు, 28న తిరువంజనం స్వామివారి అలకసేవ హోమం బలి మరణం, రథ ప్రతిష్ట 29న ముఖ్య ఘట్టం (జాతర) స్వామివారి దివ్య రథోత్సవం ఊరేగింపు 30న దోపిసేవ హోమం పూర్ణహుతి పుష్పయాగం భూత బలి సప్తవరణాలు ఏకాంత సేవ, 31న త్రయోదశి శనివారం 16వ పండుగ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు నారాయణచార్యులు ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు పేర్కొన్నారు.



బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఆదినారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలకు జాతరకొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా మంచినీటి సదుపాయం, వైద్య సిబ్బంది, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ లో ఏర్పాటు ఆలయ కమిటీ వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ప్రయాణం భక్తులకు అందుబాటులో ఉండేలా పటాన్చెరు నుండి బొంతపల్లి కమాన్ వరకు 515 నెంబర్ గల ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని, ఓఆరర్ సుల్తాన్పూర్ ఎగ్జిట్ నెంబర్ 4 నుండి కూడా భక్తులు రావచ్చని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ అల్లాణి రామోజీరావు తెలిపారు.

# గ్రామ అభివృదే లక్ష్యం.

## సర్పంచ్ కుంద్రు సంతోష.



**కొడంగల్ జనవరి 21 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలో గల తిరుమలాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంద్రు సంతోష మాట్లాడుతూ, గ్రామ అభివృదే తన ప్రధాన లక్ష్యం మని , గ్రామని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. బుధవారం ఇందిరమ్మ ఇండ్లపైన, స్వచ్ఛమైన తాగునీటి, మిషన్ భగీరథ, మురికి కలవల పైన ,పరిశుభ్రమైన పరికారాలు కల్పించి ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, స్థానిక సర్పంచ్ కుంద్రు సంతోషం, ఉప సర్పంచ్ కవిత, లైన్ మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పాండు ముదిరాజ్ ,వార్డ్ మెంబర్ లు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను ప్రారంభం



**శివంపేట జనవరి 21 మన సాక్షి**

శివంపేట మండలంలోని కొంతంపల్లి గ్రామంలో క్రీడా పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి. శివంపేట మండలంలోని కొంతంపల్లి గ్రామంలో సీఎం కప్ క్రీడలను గ్రామీణ ప్రాంతాలు ఉన్న క్రీడలలో వలన క్రమశిక్షణ శరీరకంగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆమె చెప్పారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమలింగం వెంకటేశం చాకలి నవీన్ చాకలి శ్రీనివాస్ యువకులు క్రీడలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి నా ధ్యేయం



**నడిగూడెం,జనవరి 21,మన సాక్షి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే, నా ధ్యేయమని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకట్ రెడ్డి అన్నారు. రామాపురంలో జరిగిన మొదటి గ్రామ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ వర్మ, ఏపీవో రవి, ఈసీ సురేష్, టి ఏ సతీష్, ఉప సర్పంచ్ మందులు నాగార్జున, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# టేక్మాల్ లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



**టేక్మాల్ జనవరి 21మన సాక్షి:-**

టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేక్మాల్ మండల విద్యాధికారి సుజాత, స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ హాజరై ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో తెలుగు మీడియం నుండి మొదటి స్థానంలో వి. ఐశ్వర్య జడ్పీ హెచఎస్ టేక్మాల్,రెండవ స్థానంలో పి. ప్రవళిక జెడ్. పి. హెచ్. ఎస్. టేక్మాల్, మూడవ స్థానంలో వైష్ణవి జెడ్. పి. హెచ్. ఎస్ ధనురా. అలాగే ఇంగ్లీష్ మీడియం నుండి మొదటి స్థానంలో త్రినాథ్ జెడ్. పి. హెచ్. ఎస్ టేక్మాల్, రెండవ స్థానంలో నైత్రిక జి ఎం ఎస్ టేక్మాల్, మూడవ స్థానంలో రేణుక జెడ్. పి. హెచ్. ఎస్ టేక్మాల్, నిలిచారు. వీరందరికి అతిథుల ద్వారా బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండలం సోషల్ ఫోరమ్ కన్వీనర్ బి. అశోక్, ఉపాధ్యాయులు శాంసన్ రెడ్డి, సి. హెచ్. అశోక్, శ్రీకాంత్ రెడ్డి, బీరప్ప, రజాక్ మియా, పి. రవి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**మందమర్రి రూరల్ 21 జనవరి మన సాక్షి**



చెన్నూరు శాసనసభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రిమండలం లోని చిర్రగుంట గ్రామానికి చెందిన నిమ్మతి మల్లయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 25వేల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ మాజీ సర్పంచ్ కొమురయ్య కాంగ్రెస్ నాయకులు సిద్దంజనార్ధన్.తిరుపతి సుధాకర్ .పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 21 మనసాక్షి :-**




గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలు మెరుగ్గా రావాలని ఉపాధ్యాయుల కృషి, పాఠశాల స్థాయి పర్యవేక్షణ ఉత్తమ ఫలితాల సాధన కు కీలకం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ పై కలెక్టర్ నేతృత్వంలో విస్తృత సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో ఎఫ్ ఎల్ ఎన్ పనితీరును తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బేస్లైన్ నుండి మిడ్ లైన్ వరకు ఫలితాలలో జిల్లా ర్యాంకు 5 స్థానాలు పడిపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈవో లు, జీ హెచ్ ఎం లు టార్గెట్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాబోయే ఫిబ్రవరి 26, 2026 న రాష్ట్ర స్థాయి ఎఫ్ ఎల్ ఎస్ లో నారాయణపేట జిల్లా మొదటి స్థానం సాధించేందుకు లక్ష్యం నిర్దేశించారు. సుదీర్ఘంగా జరిగిన ఈ విద్యా శాఖ విశ్రుత సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, ఏ ఎం వో విద్యాసాగర్, సీఎంవో రాజేంద్రకుమార్, ఏఎస్ సీ శ్రీనివాస్, అన్ని మండల విద్యాధికారులు ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనకు పేట ఉపాధ్యాయులు

**నారాయణపేట టౌన్, జనవరి 21 మనసాక్షి :-**



విషయ పరిజ్ఞానం విస్తృత పర్చుకోవడం తో పాటు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ ఆలోచనలు పెంపోశీదించే నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆదేశాల మేరకు ఎంపిక చేసిన ఉపాధ్యాయ బృందం బుధవారం సంగారెడ్డి జిల్లా కొల్లూర్ లోగల గాడియం పాఠశాలలో జరుగుతున్న దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ జిల్లావిద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించినట్లు ఆయన తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో జివశాస్ర విభాగంనుండి ఉపాధ్యాయులు వార్ల మల్లేశం, సంతోష్, అనిల్ నాయక్,భౌతిక శాస్త్ర విభాగం నుండి రామ్మోహన్, తిరుపతి నాయక్, సంజీవరెడ్డి,గణిత శాస్త్ర విభాగం నుండి భాను, ఫజుల్ రెహమాన్, విజయ్ లు పాల్గొన్నారు జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి,కర్ణాటక తో కలిపి మొత్తం ఆరు రాష్ట్రాల నుండి ఎంపికైన 210 నూతన ఆవిష్కరణలను వారు ఈ సందర్భంగా తిలకించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన మరో 40 స్టాల్స్ లో ఏర్పాటుచేసిన పలు అంశాలను పరిశీలించారు.

# పాఠశాల సమస్యలపై ఆర్డీవోకు వినతి

**చింతపల్లి. జనవరి 21 మనసాక్షి..**



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల వీటి నగర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నో సమస్యలు పేరుకు పోయి ఉన్నాయని పూర్వ విద్యార్థులు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చింతపల్లి మండల తహసిల్దార్ ద విజయలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఆర్డిఓ రమణారెడ్డి తను జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి ఈ పాఠశాలలో నెలకొన్న ఉన్నటువంటి సమస్యలు అన్నింటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్‌లో పాల్గొన్న మంత్రి సీతక్క

**భీంగల్, జనవరి 21,మన సాక్షి**



రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి సీతక్క పాల్గొన్నారు. బుధవారం భీంగల్ పట్టణంలో సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సీతక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ బైక్ నడిపించారు. మంత్రి సీతక్క బైక్ వెనుక కూర్చొని ర్యాలీ లో పాల్గొన్నారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 21మన సాక్షి**



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాల నిర్వహిస్తున్న, సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేయాలని, కోరుతూ బుధవారం మున్సిపల్ ఒకటో వార్డులో ఈదుల పూస పెళ్లి శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో ఇంటింటి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గౌని వెంకన్న మాట్లాడుతూ, ఒకటో వార్డులో సమస్యలు కుప్పలు తుప్పలుగా కూరుకుపోయినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్ల ప్రభాకర్ రెడ్డి,నరిగ శ్రీనివాస్, సర్వేశ్వర్, నరిగే పద్మ, రజియా, మంగమ్మ, సుల్తాన్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన ఎంఈఓ



**శివంపేట జనవరి 21 మన సాక్షి**

క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి చూపి ఉన్నత సైక్ ఎదగాలని ఎంఈఓ బుచ్చా నాయక్ అన్నారు శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఓడడం గెలవడం మనది సహజమని ఆయన చెప్పారు గ్రామ ఉప సర్పంచ్ బనగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తి చూపి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు ఇటువంటి క్రీడలు గ్రామస్థాయిలో నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని గ్రామ ఉప సర్పంచ్ బాణం గారి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరుడి మౌనిక మురళి. గ్రామ ఉప సర్పంచ్ బాణం గారి శ్రీనివాస్. మండల కాంగ్రెస్ గిరిజన సంఘం అధ్యక్షులు తిరుపతి రాథోడ్. గిరిజన సంఘం నాయకులు తిరుపతి రాథోడ్ యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి: మంత్రి సీతక్క

**ఆర్మూర్, జనవరి 21: మన సాక్షి**

అమృత్ 2.0 పథకంలో భాగంగా ఆర్మూర్ పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరా పనులకు బుధవారం మంత్రి సీతక్క,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాజేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు.అదే సమయంలో అంగడి బజార్ ప్రాంగణం దేశాయ్ బీడీ పక్కన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో మంత్రి, జిల్లా ఇంచార్జ్ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పై దృష్టి సారించారని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశించారు. గెలిచే అభ్యర్థులకు టికెట్ ఇచ్చి గెలుపొందించాలని, టికెట్ రానివారికి నామినేటెడ్ పోస్టులు, తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. టికెట్ రానివారు అధైర్యపడకుండా, టికెట్ పొందినవారిని గెలిపించాలని సూచించారు.



కార్యక్రమంలో ఆర్మూర్ సీనియర్ నాయకులు నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సంజయ్ సింగ్ బాబ్లూ, పవన్, అయ్యప్ప శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ లింగ గౌడ్, మున్ను భాయ్, సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీనివాస్, వెంకట్రామ్ రెడ్డి, మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి



**గోదావరిఖని జనవరి 21 మన సాక్షి**

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నిరసన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఎస్ జీ ఎల్ బి కే ఎస్. రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు, టీ ఎన్ టీ యు సి.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరప తలపెట్టిన సమ్మెలో కార్మికుల, రైతులు భాగస్వాములు కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు బి. అశోక్, నీరటి రాజన్న,ఈ నరేష్,సమ్ము రాజయ్య,మాతంగి రాయమల్లు, ఈదునూరి రామకృష్ణ, జైపాల్ సింగ్, జనార్ధన్, రత్న కుమార్, రాజనర్స్,ఐ రాజేశం, ఎం దుర్గయ్య,బేగ్, డి బుచ్చమ్మ, ప్రసాద్, శేఖర్, కిరణ్, క్రాంతి, రామ్ చందర్, విష్ణు, శ్రీకాంత్ వీరేందర్, రెడ్డి, భువనచంద్ర, నాగరాజు, రామస్వామి, కాంతయ్య, ఎం కొమరయ్య పులిపాక రమేష్, ఎడ్ల రవికుమార్, సదానందం మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలు కదిలిస్తే ధర్నాలు రాస్తారోకోలు తప్పవు



**తుంగతుర్తి మన సాక్షి జనవరి 21.**

తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన నూతన పార్టీ అయిన హిందుస్థాన్ సమసమాజ పార్టీ అధ్యక్షులు హజార్ శ్రీనివాస్ రావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలను తగ్గిస్తానని వస్తున్న వార్తలను ఖండిస్తూ ఆయన పార్లమెంటులో ఎంపీలు కూడా ఎవరు జిల్లాలను తగ్గించమని అడగలేదు, అందరికీ సౌలభ్యంగా ఉంటాయని ఏదో మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తూ నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల మణికంఠ మరదల మల్లయ్య గుండ్ల శ్రీనివాస్ గట్టు శ్రీనివాస్ గట్టు బాలాజీ తాడూరు ఎల్లయ్య బాలు నాయక్ ఠాగూర్ నాయక్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు యువతే మూలస్తంభం

## ఘనంగా కర్తవ్య బోధ్ దివాస్.

**నారాయణపేట టౌన్, జనవరి 21 మనసాక్షి :-**



భారతదేశ కీర్తిని ప్రపంచ నలుదిశలా చాటిన యువకిశోరం స్వామి వివేకానంద, ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా బ్రిటీష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకుని నారాయణపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం కర్తవ్య బోధ్ దివాస్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పీఎం శ్రీ జడ్పీహెచస్ కోటకొండ, జడ్పీహెచస్ జాజాపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బసిరెడ్డిపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు దేశభక్తిని, సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా ఈ కార్యక్రమాలు జరిగాయి. పీఎం శ్రీ జడ్పీహెచస్ కోటకొండలో జరిగిన సభలో ప్రముఖ వక్త, తెలుగు పండితులు రుద్రసముద్రం రాములు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీ నరసింహ మండల అధ్యక్షుడు ఎస్. రవి కుమార్, ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు, శంకర్ నాయక్, లక్ష్మారెడ్డి, లింబ్యా నాయక్, శ్రీనివాసులు, స్నేహలత, సంధ్యారాణి , మంగళ, లక్ష్మణ్, విజయలక్ష్మి , మధు,తదితరుల పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన సి.ఐ, ఎస్.ఐ లు

**మందమర్రి రూరల్21జనవరి మానసాక్షి**



మందమర్రి ఎస్.ఐ సి ఐ లుగా బుధవారం రోజు పదవీబాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎస్సై జి.నరేష్ సి.ఐ.రమేష్ లు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని ,ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిషేధిత గుట్కా, గంజా యిలాంటి మత్తు పానీయాల విక్రయాలను అరికడతామని, దానితోపాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపపై కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. అదేవిధంగా డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్సై జి నరేష్ సి.ఐ.రమేష్ లు తెలిపారు. అదేవిధంగా రోడ్ యాక్సిడెంట్లను తనదైన శైలిలో నివారిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి



**వెల్దండ జనవరి 21 మన సాక్షి:**

మండలంలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నెళ్ళ శ్రీనివాస్ బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ఎస్బిఐ మినీ బ్రాంచ్ ని ప్రారంభించిన.. సర్పంచ్



**వెల్దండ జనవరి 21 మన సాక్షి:**

మండలంలోని పోతేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మినీ బ్రాంచ్ ను రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీ లోని గ్రామ ప్రజలందరూ , వినియోగదారులు మినీ బ్యాంక్ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్ కుమార్, మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, ఉడుత శివ యాదవ్, నాయకులు డీలర్ వెంకటయ్య, చిన్న సైదయ్య, ఉడుత బాలస్వామి, వావిళ్ళ కొండల్ యాదవ్, తిరుపతయ్య, శ్రీను ,దేవేందర్, శివ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, సంస్కరణ, సమైక్యత మన ధ్యేయం.

## ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి.

**ఖమ్మం, జనవరి 21.మన సాక్షి:-**




ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమై, న్యాయవాదుల సంక్షేమం, 41ఎ సిఆర్ పిసి / 35(3) బి.ఎన్.ఎస్.ఎస్ వరణలు, అలాగే పార్లమెంట్ మరియు తెలంగాణ అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లిన ప్రతిపాదనలు వివరించారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ డ్రాఫ్ట్ లో సలహాలు సూచనలు. అలాగే వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రొటెక్షన్ యాక్ట్ వంటి న్యాయవాదుల హక్కుల అంశాలపై తన నిరంతర కృషిని వివరించారు. సభలో పాల్గొన్న న్యాయవాదులు, ఆయన సేవలను ప్రశంసించారు. దిలీప్ తాళ్లూరి రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల లో న్యాయవాదుల హక్కుల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**వెల్దండ జనవరి 21 మన సాక్షి**

ముఖ్యమంత్రి సహాయనిధి తో పేదలకు మేలు జరుగుతుందని, నిరుపేదలకు వరం అని గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన దుగ్గపురం చంద్రయ్య రూ. 60 వేల రూపాయలు, గంగాపురం లలితా లకు రూ. 20 వేల రూపాయలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, జక్కుల మల్లేష్, తిరుపతి నాయక్, నిరంజన్, మమత అనిల్ కుమార్, లలిత మల్లయ్య, రమేష్, దుగ్గపురం యాదయ్య (పులి) ,హరిలాల్ , శ్రీను నాయక్, గణేష్, ఎండి అజార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ ఘనంగా జయంతి



**ధర్మారం, జనవరి,21, మన సాక్షి,**

ధర్మారం మండలం మేడారంలో ఈరోజు శ్రీ శ్రీ భక్త మార్కండేయ మహర్షిజయంతినిపురస్కరించుకొని నంది మేడారం గ్రామంలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుంట రాజు , ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ అభిషేక కార్యక్రమం లో మేడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తం రాజయ్య , పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు తుమ్మ తిరుపతి , నడిమెట్ల నారాయణ , నడిమెట్ల చిన్న నారాయణ, ట్రెజరర్ తుమ్మ శ్రీనివాస్ ,బుధారపు వేణుగోపాల్ ,నడిమెట్ల మోహన్ , కుంట తిరుపతి, కందుల రాజలింగు, పోగుల గంగాధర్ ,తుమ్మ నరేష్ , తుమ్మ రాకేష్, కడారి గంగాధర్, కొక్కుల విద్యాసాగర్, పారుపల్లి సుమన్, లశెట్టి వెంకట సాయి ,తుమ్మ నారాయణ, నడిమెట్ల ఉదయ్, పోగుల సత్యనారాయణ, మొదలగువారు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**శేరిలింగంపల్లి 21 జనవరి మన సాక్షి**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌కు చెందిన మహాదేవప్ప అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆరఫ్)కు దరఖాస్తు చేసుకున్నారు. సీఎంఆరఫ్ ద్వారా రూ.1 లక్ష 50 వేల రూపాయల విలువైన ఎలసి మంజూరు చేసిన నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే గాంధీ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి తో కలిసి ఆ ఎలసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.

# లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి

**నడిగూడెం జనవరి 21మన సాక్షి:**



రత్నవరం గ్రామంలోమొక్కల పెంపకం నర్సరీని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఐదువేల మొక్కలను సంరక్షించే లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ నర్సరీకి ఏమైనా పరికరాలు గాని ఏమైనా ఇతరత్రా అవసరాలు గాని ఉంటే గ్రామపంచాయతీ ద్వారా సమకూరుస్తానని అన్నారు.

# మండల స్థాయి టాలెంట్ ఎగ్జామ్...

**నడిగూడెం జనవరి 21మన సాక్షి:**



నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాజా ఉపేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ సోషల్ స్టడీస్ ఫోరం మండల కన్వీనర్ అహల్య సోషల్ స్టడీ ఉపాధ్యాయులు ప్రమీల నాగరాజు సైదులు బిక్షపతి మల్లయ్య పాల్గొన ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ మిడిల్ లో మొదటి బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెం చెందిన ఎం సంజన ద్వితీయ బహుమతి రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం చెందిన మైతిలి తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెంకు చెందిన భవ్య శ్రీ తెలుగు మీడియంలో జడ్.పి.హెచ్.ఎస్ వల్లపురము కు చెందిన సైదాబీ ద్వితీయ బహుమతి జెడ్పిహెచఎస్ రత్నవరం చెందిన జి రేష్మా పొందడం జరిగింది

# 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**గరిడేపల్లి జనవరి 21 మనసాక్షి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా నిలవబోతున్నాయని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామం సమీపంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో 200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ సంవత్సరం అంతానికి పూర్తిచేయాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

5 లక్షల 36వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2500 మంది విద్యార్థులకు విద్యతోపాటు వసతి కల్పించే విధంగా అన్ని హంగులతో పాఠశాల భవనాలు, హాస్టళ్లు, స్టాఫ్ క్వార్టర్స్ తో ఈ పాఠశాలను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

గడ్డిపల్లి వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణ పాఠశాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ నుండి గణపత్ రెడ్డిని ఆయన కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,జిల్లా ఎస్పీ కే నరసింహ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు డిపిఎంలు, ఏపీఎంలు ముఖ్యపాత్ర పోషించాలి



**నల్లగొండ, జనవరి 21,మన సాక్షి.**

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముందుకు తీసుకువెళ్లడంలో డిపిఎంలు, ఏపీఎంలు ముఖ్యపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సాధ్యమైనంత మందిని సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని, కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని , గ్రామైక్య సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, బుక్కుల నిర్వహణ, రుణాలు పొందడం, తిరిగి చెల్లించడం, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని, జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉల్లాస్ అక్షరమాల కార్యక్రమంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ,.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటీండెంట్ నేత నరసింహారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ,ఏపీఎంలు ఈ హాజరయ్యారు.

## జిల్లా కారాగారానికి నూతన సూపరింటెండెంట్‌గా కె. ఆనందరావు



**నల్లగొండ,జనవరి 21, మన సాక్షి.**

నల్గొండ జిల్లా కారాగారానికి నూతన సూపరింటెండెంట్‌గా కె. ఆనందరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన సూపరింటెండెంట్ పదోన్నతి పొందుతూ కేంద్ర కారాగారం చర్లపల్లికు బదిలీపై వెళ్లారు. కె. ఆనందరావు గతంలో కేంద్ర కారాగారం నిజామాబాద్లో సూపరింటెండెంట్‌గా సేవలందించారు. పరిపాలనా అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపు పొందిన ఆయన, నల్గొండ జిల్లా కారాగార అభివృద్ధికి కృషి చేస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన సూపరింటెండెంట్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జైలర్ బాలక్రిష్ణ డిప్యూటీ జైలర్ వెంకట్ రెడ్డి కారాగార సిబ్బంది శ్రీరామ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్రంపోడు తహశీల్దార్‌గా ఎన్. కరుణ శ్రీ

**గుర్రంపోడు, జనవరి 21, మన సాక్షి:**



గుర్రంపోడు మండల నూతన తహశీల్దార్‌గా ఎన్. కరుణశ్రీ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ పి. శ్రీనివాస్ మిర్యాలగూడకు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో తిరుమలగిరి నుండి బదిలీపై వచ్చిన కరుణశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, విధుల నిర్వహణలో సిబ్బంది అందరూ సమన్వయంతో సహకరించాలని కోరారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు నజీర్, హాకీం, సర్వేయర్ రాంనర్సయ్య, ఏఎస్ సాలయ్య, జూనియర్ అసిస్టెంట్లు సందీప్, గోవర్ధన్, యాదగిరి, రామక్రిష్ణ, శ్రీనివాస్, రాంరెడ్డి, జీపీఓల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎఫ్.ఏ.ఎస నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ శివ ,ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికైన గొట్టిపర్తి



**సూర్యాపేట జనవరి 21 మనసాక్షి**

స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గొట్టిపర్తి శ్రీకాంత్ ఎంపికయ్యారు. బుధవారం తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బత్తుల హేమంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బొగ్గారపు దయానంద్ లు ముఖ్య అతిథులుగా హాజరై గొట్టిపర్తి శ్రీకాంత్ కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గొట్టిపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి



**సంస్థాన్ నారాయణపురం,జనవరి21,మన సాక్షి:**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా బుధవారం నారాయణపురం పోలీసులు డ్రైవ్‌లో భాగంగా 'సజీవంగా చేరుకోండి' ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణపురం మండల పరిధిలో స్థానిక ఎస్సై జె.జగన్ ప్రజలకు ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్,సీటు బెల్టు ధరించి వెళ్లాలని అన్నారు.రాంగ్ రూట్లో ప్రయాణించకుండా,మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని సూచించారు.18 సంవత్సరాల వయసు కన్న తక్కువ ఉన్నవారికి డ్రైవింగ్ ఇవ్వకకూడదన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం శుభారంభం



**గరిడేపల్లి జనవరి 21మసాక్షి**

తాళ్ల మల్కాపురం గ్రామంలో వెలయబోతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ పుణ్యకార్యానికి శ్రీకారం చుడుతూ, ఈరోజు మొదటగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ, తాళ్ల మల్కాపురం. సభ్య వట్టికూటి బిక్షం మాజీ ఎంపీటీసీ గురవయ్య రాతి కింది అంజయ్య వట్టికూటి బాబు వార్డు నెంబర్ అనంతు కాశయ్య వట్టి కూటి అంజయ్య ఎలక కృష్ణ యమగని సైదులుతదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యం

### సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్




**పెన్ పహాడ్ జనవరి 21 మనసాక్షి:**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారంరోడ్డు భద్రతా మహా ఉద్యమంలో భాగంగా పెన్ పహాడ్ మండలంలోని అనాజిపురం గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ నందు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేకమంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సూర్యాపేట మండలాలలో ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని ఉంచారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని. ఈ కార్యక్రమంలో పెన్పహాడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ కస్తాల గోపి కృష్ణ , ఏ ఎస్ ఐ రాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య , వైస్ ప్రిన్సిపాల్ గురు చరణ్ , గుర్రాల సోమయ్య మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది...

## నల్గొండ కార్పొరేషన్ కమిషనర్ గా శరత్ చందర్.

**నల్గొండ,జనవరి 21,మనసాక్షి**



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా జిహెచఎంసి నుండి శరత్ చందర్ నియామకమయ్యారు ఇక్కడ పనిచేసిన కమిషనర్ హుజరాబాద్ కు బదిలీ అయ్యారు.

## 25 నుండి ఐద్వా 14వ జాతీయ మహాసభలు



**గరిడేపల్లి జనవరి 21మనసాక్షి**

హాసభలు జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో కళ్యాణ మండపంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని న జరిగే బహిరంగ సభకు లక్షలాది మహిళలు తరలి రావాలని కోరుతూ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలశీ కీతవారిగూడెంలో ఈరోజు ఐద్వా జిల్లా నాయకురాలు సుందరి రమాదేవి జెండా ఐస్కరణ చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డు నెంబరు భూతం సరిత పెండెం నాగజ్యోతి గుండు లింగమ్మ జుట్టు కొండ సుశీల మిట్టపల్లి మహాలక్ష్మి అమర గాని వెంకటమ్మ ఆవుల సరోజన ఎల్లావుల గంగ మేరీగపద్మ చిలక రాజు నారాయణమ్మ ఎల్లావుల పిచ్చమ్మ జ్యోతి నాగమ్మ నాగమణి విజయ రమణ మరియు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

**తుంగతుర్తి మన సాక్షి జనవరి 21.**



తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన గుండ గాని శ్రీనివాస్ తండ్రి రాజయ్య, మద్దెల మనోహర్ తండ్రి మల్లయ్య, మద్దెల బిక్షం అనే మమ్ములను మూడు రోజుల క్రితం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు వందరోజుల మహాసభకు మీటింగ్ ఉన్నదని తీసుకువెళ్లి మమ్ములను పార్టీలో చేరినట్లు సిపిఐ ఎంఎల్ మాసు లైన్ నాయకులు పేపర్లలో వేసినారు కానీ మాకు ఆ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు,ఆ పార్టీలో మేము చేర లేదు అని తెలియపరిచారు.

## ఐద్వా మహాసభల కరపత్ర ఆవిష్కరణ

**పెన్ పహాడ్ జనవరి 21 మన సాక్షి:**



జనవరి 25 నుంచి 28వ తేదీ వరకుహైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి. ఆధ్వర్యంలో బుధవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి నెమ్మాది లక్ష్మమ్మ. జిఎంపిఎస్ జిల్లా నాయకుడు వీరబోయిన రవి యాదవ్. సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. మాజీ సిపిఎం మండల కార్యదర్శి గుర్రం గోపిరెడ్డి. మహిళా నాయకురాళ్లు.. మంగ్లీ. కళావతి. లక్ష్మి. లింగమ్మ. సైదమ్మ. రేవతి. మాణిక్యమ్మ .మంగమ్మ .సుకన్యపాల్గొన్నారు.

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి 21 జనవరి మన సాక్షి**



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ప్రాంతంలో కుడికుంట చెరువు నుండి హెరిటేజ్ చౌరస్తా వరకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పరిశీలించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో కాలనీలు వరద నీటితో ముంపుకు గురవుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వరద నీటి కాల్వ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయనివారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్‌తో పాటు స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతి కి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**పెన్ పహాడ్ జనవరి 21 మన సాక్షి:**



కర్ల రాజేష్ మృతికి కారకులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతం వినయ్ బాబుమాదిగ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పెన్ పహాడ్ మండల కేంద్రానికి. రానున్నారని ఆయన తెలిపారు. మందకృష్ణ మాదిగ పాల్గొనే ఈ కార్యక్రమంలో వందలాదిమంది దళిత కులస్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. రంగారెడ్డి జిల్లాఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు. పెన్ పహాడ్ మండల ఇన్చార్జ్ పెంటన్నోళ్ల నరసింహ మాదిగ . ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి. పెన్ పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఒగ్గు రవి. జిల్లా నాయకులు. సూరారపు తిరుమలేష్ మాదిగ.. నాగరకుంట మహేందర్ మాదిగ.లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణీ



**కంగ్టి, జనవరి 21, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం ఘనపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు రెండు జతల దుస్తులను సర్పంచ్ కురాకుల శ్వేత కృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంలను అర్హులైన పిల్లలందరికీ అందజేశామన్నారు. కేంద్రాల్లో ప్రి ప్రైమరీ విద్య సక్రమంగా నిర్వహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంతోషి బాయి,ఆయా పోచవ్వ , ఉపాధ్యాయులు నరేందర్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గట్టు పీర్ల దర్గా ఉరుసు

**చింతపల్లి. జనవరి 21 మనసాక్షి.**



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గట్టు పీర్ల దర్గా ఉరుసు ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి భక్తుల రాక సందర్భంగా దర్గా సమీపంలో భక్తులకు సకల సౌకర్యాలు సమకూర్చారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు దర్గా కమిటీ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా దాతల సహకారంతో అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు మూడు రోజులు గా వివిధ కార్యక్రమాలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు, పలు గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు. దర్గా ముత్తవల్లి నిరంజన్,ఉత్సవ కమిటీ కార్యనిర్వహకులు పడకండి జంగయ్యలు పేర్కొన్నారు.

# పశువైద్య శిబిరాలు



**రామసముద్రం జనవరి 21మనసాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలకేంద్రంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మనేవారిపల్లె గ్రామంలో పశు వైద్యాధికారి పావని ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా పశు వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా పశువులకు గాలికుంటి వ్యాధి, గర్భకోశ సంబందించిన వ్యాధులకు చికిత్సలు అందించి గొర్రెలు మేకలకు నత్తల నివారణమందులు దూడలకు నట్టల మందులు తాపించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశు యాజమాన్యం విజవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, హరిప్రసాద్ నాయుడు గ్రామ ప్రజలు పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# తక్కలపల్లి లో పశుగ్రాసం సాగు పై అవగాహన

**చింతపల్లి. జనవరి 21 మనసాక్షి**



చింతపల్లి మండల పరిధిలోని తక్కెళ్ళపల్లి గ్రామంలో బుధవారం పశుగ్రాస పరిశోధన సంస్థ హైదరాబాద్ శాస్త్రవేత్తలచే పశుగ్రాస సాగుపై రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ జె అరుణకుమారి ఆధ్వర్యంలో వివిధ రకాల పశుగ్రాస సాగుపై వాటి రకాల సాగు చేయు విధానంపై అవగాహన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన శాస్త్రవేత్తలను స్థానిక సర్పంచ్ మేడపు అంజయ్య గ్రామ రైతులు శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేడపు అంజయ్య, ఉప సర్పంచ్ పుప్పాల కన్నయ్య,మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి, పద్మ పూలు సింగ్ నాయక్, ఉమ్మాపురం సర్పంచ్ కేశగోని యాదమ్మ సత్తయ్య, మాజీ ఎంపిటిసి కాసారం మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం.



**నలగొండ, జనవరి 21, మనసాక్షి**

గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్‌పంపులు, ఓవర్‌లహెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలనిఆదేశించారు.పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్‌డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. డిపిఓ శంకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శాంత కుమారి ,తదితరులు హాజరయ్యారు.

# మాదాపూర్ పీఎస్ పరిధిలో అరైవ్ - అలైవ్



**శేరిలింగంపల్లి 21జనవరి మన సాక్షి**

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ భద్రత మాసోత్సవాలు భాగంగా బుధవారం అరైవ్–అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డుపై ప్రయాణించే పౌరులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్ స్పెక్టర్ కృష్ణ మోహన్, మాదాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి ఆహ్వానం

**శంకర్‌పల్లి: జనవరి 21: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు బ్రానుప్రకాష్ రెడ్డిని తిరుపతిలోని వారి నివాసంలో శివాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. హైదరాబాద్ వచ్చినప్పుడు పురాతన మరకత శివాలయాన్ని దర్శించుకుంటానని భానుప్రకాష్ రెడ్డి తెలిపినట్టు దయాకర్ రాజు చెప్పారు.

# లైసెన్స్ సర్వేయర్లు భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జనవరి 21 మనసాక్షి**

గ్రామాలలో భూమి కొలతల సమస్య తీర్చుటకు గాను వ్రాత పరీక్ష ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల 45 రోజుల శిక్షణకాలం పూర్తయిన సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశమునకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత శిక్షణ చేసుకున్న లైసెన్స్ సర్వేలు నూతన నైపుణ్యంతో భూభారతి, ధరణి , ఎల్ ఆర్ పి సమస్యలు ఉన్న భూములను సర్వే చేసి ఖచ్చితమైన నివేదిక అందించాలని, స్థిరమైన పరిష్కారం, ఖచ్చితమైన కొలతలు ఉండాలని ఆ విధంగా గ్రామాలలో తహసిల్దార్, జిపిఓ సహాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మీ మీద రైతులకు అపార నమ్మకం కలిగేలా పనిచేయాలని, ప్రభుత్వం మీ మీద పెట్టుకున్నా నమ్మకాన్ని నిలబెట్టి సూర్యాపేట జిల్లాను భూమి రికార్డుల విషయంలో ముందు వరుసలో నిలబెడతారని సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, మండల సర్వేయర్లు ఇతరులు హాజరయ్యారు

# విద్యార్థికి చదువే ఒక ఆయుధం



**చింతపల్లి. జనవరి 21 మనసాక్షి.**

బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని గోడుకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని అందుకోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం తాసిల్దార్ విజయలక్ష్మి ,గొడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యయునీ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సందూరి చెరువు చేపల వేలంపాట



**రామసముద్రం జనవరి21 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ కి చెందిన సందూరి చెరువు కు బుధవారం సర్పంచ్ రెడ్డెప్ప, డి ఎల్ పి ఓ నాగరాజు, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శి సాకమ్మ ఆధ్వర్యంలో చేపల వేలం పాట నిర్వహించారు. ఈ చేపల చెరువు వేలంపాటలో నలుగురు పాల్గొనగా హెచ్చు దారుని పాటగా చేపలచెరువు దక్కించు కున్న పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన గంగాధర్ రూ. 58,500లకు దక్కించుకున్నారు.ఈ వేలంలో పాల్గొన్నా సర్పంచ్ రెడ్డెప్పనాయుడు,టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి,సందూరి చెరువు కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, మాలమహానాడు మండల అధ్యక్షులు టి. కృష్ణప్ప, పంచాయతీ టిడిపి నాయకులు వేణుగోపాల్, గోపాలకృష్ణ నాయుడు, బాబురావు హరిప్రసాద్ నాయుడు, అధికారులు వి ఆర్ ఓ జగదీష్, రెడ్డెప్ప, మహిళా పోలీస్ శారద, స్వేత, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులతో మరింత అభివృద్ధి చేస్తా

## మంత్రి సీతక్క





**భీంగల్, జనవరి 21,మన సాక్షి**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, పట్టణానికి జిల్లా మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు తేవడం ద్వారా మరింత అభివృద్ధి చేస్తానని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. బుధవారం భీమ్‌గల్ పట్టణం లో రూ. 55 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళ సంఘాలలో అర్హులు కాదని బీఆరస్ ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని కాని కాంగ్రెస్ ప్రభుత్వం వయసుకు సంబంధం లేకుండా మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పించి బ్యాంకుల ద్వారా బీమా సదుపాయాన్ని కూడా అందిస్తుందని అన్నారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసిన అభివృద్ధి ఆగదని కనుక భీమ్‌గల్ ప్రజలు కూడా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, పర్స అనంత్ రావు, వాక మహేష్, నాగేంద్రబాబు, సుంకరి సురేష్, సతీష్, సమీర్, జుబేర్, హసీబ్, జీషన్, ఆమెర్, దానిష్, దుమల రాజు, అరిగేల జనార్దన్, మహేష్, సాయిబాబా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 21 మన సాక్షి**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్. ఈ సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హాల్ సమస్యను పరిష్కరించాలని అలాగే డ్రైనేజీ, రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.

ఈ మేరకు కార్పొరేటర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ దివ్యజ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, రంగమ్మ, డప్పు సాయి, సలీం, అక్తర్, సంతోష్, రాజు, నాగరాజు, నరేష్, సాయి సుందర్, బాబు రావు, విష్ణు, నర్సింగ్ రావు, శ్రీనివాస్, నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, కిషోర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మర్రి శంకుస్థాపన



**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 21 మన సాక్షి**

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్‌లో రూ.75,00,000/- డెభై ఐదు లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ సబ్ లైన్స్ రోడ్ నెంబర్ 19, 23 లలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పననే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరస్ నాయకులు జేఏసీ వెంకన్న, బద్దం హేమంత్ రెడ్డి, అమీనుద్దీన్, తులసి సురేష్, రామచందర్, బంగారు మల్లేష్, గోపాల్, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, చంద్రమౌళి, సర్వేష్ యాదవ్, హేమంత్ పటేల్, ఫరీద్, ప్రభాకర్ గౌడ్, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఆర్. శ్రీనివాస్, పేపర్ శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, కరీం, సంపత్ యాదవ్, అరుణ్, సాయిప్రసాద్, వినీత్, బీఆరస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానిక బస్తీ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు తహసీల్దార్ శ్రీనివాసులు

**మిర్యాలగూడ, గుర్రంపోడు, జనవరి 21:**



మిర్యాలగూడ తాసిల్దారుగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గుర్రంపోడు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ప్రభుత్వం చేపట్టిన తాజా రెవెన్యూ అధికారుల బదిలీల్లో భాగంగా ఆయన్ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసులు గత ఏడాది మే 2, 2025న గుర్రంపోడు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. 8 నెలల పాటు గుర్రంపోడు మండలంలో సేవలందించారు. తన ఎనిమిది నెలల స్వల్ప కాలంలోనే భూ రికార్డుల ప్రక్షాళన, ధరణి సమస్యల పరిష్కారంలో ఆయన తనదైన ముద్ర వేశారు.

## శంకర్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



**శంకర్‌పల్లి: జనవరి 21: (మన సాక్షి):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, మహేష్ బిఆరస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో గులాబీ జెండా ఎగరాలని, చైర్మన్ పీఠం దక్కించుకోవాలని అన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, న్యాయవాది ఉపేందర్ రెడ్డి, యూత్ లీడర్ ఎజాస్ ఉన్నారు.

## భక్తులు సహకారంతో భూదాన మహా యజ్ఞం



**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 21 మన సాక్షి**

కానాజిగూడ లోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో బుధవారం సందర్భంగా మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వహకులు, డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అరుదైన మరకతము చే మల్చబడిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయ అభివృద్ధికి, భక్తులు సహకారంతో భూదాన మహా యజ్ఞం కొనసాగుతున్నదని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విరాళాలు అందజేయాలని భక్తులకు కోరారు. దాతలు చెల్లించిన ప్రతి విరాళముల కు ఇన్కమ్ టాక్స్ మినహాయింపు ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి టెండర్ ల దోపిడీ పై సిబిఐ దర్యాప్తు చేయాలి



**గోదావరిఖని జనవరి 21 మన సాక్షి**

సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీ ఎంగా మార్చివేసిందని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు నైనీ బ్లాకును కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని, ఇందుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యమని వెల్లడించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య,,అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్,నడిపల్లి అభిషేక్ రావు, కోశాధికారి చెలుపూరి సతీష్, పలాడి శ్రీనివాసరావు, మోదం పల్లి రాజేశం,వాసర్ల జోసెఫ్, టిఆరస్ నాయకులు కవితా సరోజన, తోట వేణు, చిరంజీవి,నూతి తిరుపతి, తోకల రమేష్,జనగాం మల్లేష్ ఉప్పులేటి తిరుపతి,మీస రాజు, మురళీకృష్ణ, రాజు ఆరిఫ్ కొప్పుల శ్రీనివాస్, రవీందర్,రాములు, దేవేందర్ మల్లారెడ్డి,వేణు ప్రసాద్, కుమార్ సుకుమార్ శ్రీకాంత్ ప్రసాద్, ఎండి మజార్, మధు సందీప్,వేణు,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే కాంగ్రెస్ కొత్త డ్రామాలు..

### మంత్రి సీతక్క పర్యటనపై బీఆరస్ ధ్వజం..



**భీంగల్, జనవరి 21,మన సాక్షి**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు కొత్త డ్రామాలకు తెరలేపారని, ప్రజలను మభ్యపెట్టేందుకే మంత్రి సీతక్క చేత అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. భీమ్‌గల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ చౌట్□పల్లి రవి, మాజీ ఎంపీపీ మహేష్ మాట్లాడారు.గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు రాగానే పట్టణంలో మహిళలకు చీరలు పంచడం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పట్టణ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గతంలో మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని.. మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఎన్నికల కోసం మంత్రి సీతక్కతో ఆ పనులనే మళ్లీ ప్రారంభిస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.

## మిర్యాలగూడలో ఏసీబీ సోదాలు

**మన సాక్షి, జనవరి 21మిర్యాలగూడ :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో ఏసీబీ సోదాలు బుధవారం నిర్వహించారు. హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసాలలో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలతో ఆయన నివాసాల్లో సోదాలు చేపట్టారు. గత నెలలో 60 వేల రూపాయలు లంచం తీసుకుంటూ వెంకటరెడ్డి ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. పాఠశాలకు అనుమతి విషయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారు. దాంతో ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. ఇది ఇలా ఉండగా ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడలోని ఆయన నివాసాలలో సోదాలు నిర్వహించారు. మిర్యాలగూడలోని రెండు చోట్ల, మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెంలో ఆయన బంధువుల నివాసాలలో కూడా సోదాలు చేపట్టారు.

## ముప్పవరం నుంచి కాజ వరకు యాక్సెస్ కంట్రోల్ కారిడార్

అమరావతి: చెన్నై-కోల్‌కతా హైవేలో ప్రకాశం జిల్లా ముప్పవరం నుంచి గుంటూరు జిల్లాలోని కాజ వరకు 100 కి.మీ. మేర యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా మార్చే ప్రాజెక్ట్‌లో ముందడుగు పడింది. దీనికి సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) తయారీకి టెండర్లు పిలవగా, భోపాల్‌కు చెందిన ఎల్.ఎన్.మాలవ్య సంస్థ బిడ్ దక్కించుకుంది. డీపీఆర్ ఏడాదిలో సిద్ధం కానుంది. శ్రీసత్యసాయి జిల్లాలోని కోడూరు నుంచి ప్రకాశం జిల్లాలో ముప్పవరం వరకు నిర్మిస్తున్న యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే (బెంగళూరు-అమరావతి హైవే)లోని వాహనాలు.. ముప్పవరం వద్ద చెన్నై-కోల్‌కతా హైవే (ఎన్‌హెచ్-16)లో చేరతాయి. వీటితోపాటు, అటు చెన్నై వైపు నుంచి వచ్చే వాహనాలు కూడా కలిపి మున్ముందు.. ముప్పవరం నుంచి గుంటూరు, విజయవాడ వైపు రద్దీ పెరగనుంది. దీంతో సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా ముప్పవరం నుంచి కాజ దాటిన తర్వాత విజయవాడ బైపాస్ వరకు ఇప్పుడున్న హైవేని యాక్సెస్ కంట్రోల్‌గా కారిడార్‌గా మార్చాలని నిర్ణయించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.